VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 14-02-2024 సంపుటి : 06 సంచిక : 158 పేజీలు : 8 వెల : రూ 3-00

## 'పీఎం సూర్య ఘర్' పథకాన్ని ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ..



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 ప్రధాని నరేంద్ర మోదీ కొత్తగా ఉచిత విద్యుత్ పథకం పీఎం సూర్య ఘర్ : బిజ్లీ ముఫ్త్ యోజన కొత్త పథకాన్ని ప్రకటించారు. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కోసం పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పథకం ద్వారా ప్రజలకు ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుదందించేందుకు కేంద్రం ఇటీవల బడ్జెట్‌లో పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. రూ.75వేలకోట్ల పెట్టుబడితో ప్రాజెక్టు ద్వారా ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించడం ద్వారా కోటి ఇండ్లలో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.పథకం కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సబ్సిడీ నుంచి రాయితీతో కూడిన బ్యాంకుల రుణాలు పొందవచ్చని.. వీటితో ప్రజలపై ఎలాంటి వ్యయభారంపడకుండా కేంద్రం భరోసా ఇస్తుందన్నారు. స్టేక్ హోల్డర్లందరూ జాతీయ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఏకీకృతం చేయబడతారని, ఇది సౌలభ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందన్నారు. పథకానికి క్షేత్రస్థాయిలో ప్రచారం కల్పించేందుకు పట్టణ స్థానిక సంస్థలకు, పంచాయతీలకు అందించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణాలు, పంచాయతీలు తమ పరిధిలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ప్రోత్సహించాలని పిలుపుని చ్చారుఈ పథకంతో విద్యుత్ బిల్లులు తక్కువ రావడంతో పాటు ఉపాధి కల్ప న జరుగుతుందని తెలిపారు. 'సౌరశక్తిని, స్థిరమైన అభివృద్ధిని మరింత విస్తృతం చేద్దాం' మంటూ పిలుపుని చ్చారు. గృహ వినియోగదారులు, ముఖ్యంగా యువత ఈ 'సూర్య ఘర్' పథకాన్ని బలోపేతం చేయాలని కోరా రు. ఇందుకోసం .ఐనీల.తినిలో దరఖా స్తు చేస్తు చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ఇటీవల బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ పథకాన్ని ప్రారం భించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా నేపథ్యం లో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రూఫ్‌టాప్ సిస్టమ్ బిగిం పు ద్వారా ప్రతి కుటుంబానికి ఏటా 15వేల నుంచి 18వేల వరకు ఆదా అవుతుందని, వినియోగించు కోగా విద్యుత్ మిగిలితే.. పంపిణీ సంస్థలకు విక్రయించుకోవచ్చని బడ్జెట్ ప్రసంగం లో కేంద్రం మంత్రి పేర్కొన్నారు.

## మట్టిలోని మాణిక్యాలను సానపట్టగలిగితే అంతర్జాతీయ తీసుకెళ్లొచ్చు: సీఎం జగన్




అమరావతి:ఫిబ్రవరి 13 రాష్ట్రవ్యాప్తంగా 50 రోజుల పాటు పండుగ వాతావరణం లో ఉత్సాహంగా సాగిన 'ఆడు దాం ఆంధ్రా' క్రీడా పోటీలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. విశాఖ సాగర తీరంలో ముగింపు వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ కార్యక్ర మం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళ వారం విశాఖలో పర్యటించను న్నారు. ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమ తులు అందజేయనున్నారు. ఇందుకోసం సీఎం జగన్ మంగళవారం సాయంత్రం 4 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి విశాఖ చేరుకుంటారు. పీఎం పాలెంలోని వైఎస్సార్ క్రికెట్ స్టేడియానికి వెళ్లి క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షిస్తారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. అనంతరం అక్కడి నుంచి తాడేపల్లికి చేరుకుంటారు .మారుమూల గ్రామాల్లోని క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' మెగా టోర్నీని నిర్వహించింది. గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 50 రోజులపాటు ఈ క్రీడా సంబరాలు కొనసాగాయి. మొత్తం

## ఆధ్యాత్మిక శోభ లో హరిహర క్షేత్రం



స్థానిక సంకల్ బాగ్ హరి హర క్షేత్రం లో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4 రోజు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి మూల మూర్తులకు, ఉత్సవ మూర్తులకు ఏక కాలం లో పంచామృత అభిషేకం, విశేష అర్చనలు నిర్వహించడం జరిగింది అనంతరం మన్యు సూక్త హోమం ఆంజనేయ స్వామి అనుగ్రహం కొరకు నిర్వహించడం జరిగింది. ఈ రోజు కార్యక్రమం లో కాశీ హరిద్వార్ నుండి అఘోరాలు వచ్చి స్వామి వారి సేవ లో పాల్గొనడం భక్తులను ఆశ్చర్యం కు గురి చేసింది,.వందలాది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.సాయంత్రం శ్రీవారు హనుమద్ వాహనం పై పురావీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తుల భజన కోలాటం లు నృత్యాలు ఆధ్యాత్మిక శోభ ను తీసుకొని వచ్చాయి ఈ కార్యక్రమం లో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, కార్యదర్శి హెచ్ కె రాజశేఖర రావు, గౌరవ సలహాదారులు హెచ్ కె మనోహర రావు, మాధవ ప్రభు, ఎణ ప్రభాకర్, ఉమేష్ శివరాం ప్రసాద్ రామ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## కనీస మద్దతు ధరకు చట్టబద్ధత : రాహుల్ గాంధీ హామీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 డిమాండ్ల సాధనకు రైతులు ఛలో ఢిల్లీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ గెలుపొంది పాలనా పగ్గాలు చేపడితే రైతులందరికీ తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కల్పిస్తూ చట్టపరమైన భద్రత కల్పిస్తామని రాహుల్ భరోసా ఇచ్చారు. స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించారు. ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించడం చారిత్రక నిర్ణయమని 15 కోట్ల మంది రైతుల జీవితాలను ఇది మార్చేస్తుందని, వారి సౌభాగ్యానికి దారితీస్తుందని రాహుల్ పేర్కొన్నారు. న్యాయం చేసే దిశగా ఇది కాంగ్రెస్ తొలి గ్యారంటీ అని ఆయన వివరించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ ఈ హామీ ఇచ్చారు.కాగా, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది. 'ఛలో ఢిల్లీ' కార్యక్రమంలో భాగంగా పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్‌కు రైతులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ముందుగా పోలీసులు వచ్చినవాళ్లను వచ్చినట్టే అరెస్ట్ చేసి స్టేషన్‌లకు తరలించారు.కానీ, కాసేపటికే రైతుల సంఖ్య పెద్ద ఎత్తున పెరగడంతో అరెస్టులు సాధ్యం కాలేదు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు..


### జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన..





కర్నూలు విభారె న్యూస్ ఫిబ్రవరి 13.. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జర్నలిస్ట్ ల ఇంటి స్థలాల మంజూరు కు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జివో నెం.535 లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు మంజూరు కు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు..5 సంవత్సరాల అనుభవం కలిగిన 368 మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టుల జాబితా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా వచ్చిందని,ఈ జాబితాను మండల వారీగా విభజించి తహసీల్దార్ లకు పంపించి వెరిఫికేషన్ చేయించడం జరిగిందన్నారు.దరఖాస్తు చేసుకున్న విలేకరులు కోరుకున్న విధంగా ఆయా మండలాల్లో, డివిజన్ కేంద్రాల్లో, కర్నూలు నగరం లో ఇళ్ళ స్థలాల కోసం భూములను గుర్తించడం జరిగిందన్నారు.జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం కు సంబంధించిన కమిటీ సభ్యులు ఆ స్థలాలను పరిశీలించాలని కలెక్టర్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి కి సూచించారు.కర్నూలు నగరానికి సంబంధించి రెండు చోట్ల భూమిని గుర్తించడం జరిగిందని, తహశీల్దార్ల తో కలిసి వెంటనే ఆ భూములను పరిశీలించి తమ అభిప్రాయం చెప్పాలని కలెక్టర్ తెలిపారు. గురువారం సాయంత్రం పరిశీలిస్తామని కమిటీ సభ్యులు నాగిరెడ్డి తెలిపారు.అనర్హులుగా గుర్తించిన జర్నలిస్టులు వెరిఫికేషన్ కు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే డి ఆర్ ఓ లేదా సంబంధిత తహసీల్దార్ కు తెలియచేయవచ్చని కలెక్టర్ సూచించారు అదే విధంగా నంద్యాల జిల్లాకు సంబంధించిన 15 మంది విలేకరులు కర్నూలు జిల్లాలో పని చేస్తున్నామని, కర్నూలు నగరంలో స్థలం కావాలని కోరియున్నారని, ఆ జాబితాను నంద్యాల డిఆర్ఓ కి పంపించి వెరిఫై చేయించి,అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో డిఆర్ఓ మధుసూదనరావు, సమాచార శాఖ డిడి జయమ్మ,కమిటీ మెంబర్ నాగిరెడ్డి,ఈ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, కల్లూరు,కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్ తహసీల్దార్లు మునివేలు, రామాంజులు నాయక్, మోహన్ కుమార్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించండి: జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 13-రాబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్ట్ -2 ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సమర్థవంత నిర్వహణపై నోడల్ అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల (వలరనబుల్ మ్యాపింగ్) రిపోర్టులు సమర్పించాలని రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకొని వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్టులను సిద్ధం చేసి పంపాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల బృందాలకు ఈ నెలాఖరులోగా అన్ని శిక్షణలు పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఫారంలను వెంటనే పూర్తి చేసి అర్హులైన వారిని ఓటర్ల జాబితాలో నమోదు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే వీడియో వ్యూయింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సెర్వెలెన్స్ తదితర టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా బృందాలు నిర్వహించాల్సిన విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# సంపాదకీయం

మంగళవారం 13-02-2024

## కృష్ణ జన్మభూమిపైనే అందరి దృష్టి

500 ఏళ్లుగా వివాదాలు, సవాళ్లు, న్యాయపరమైన చిక్కులు, సమస్యలు అన్నీ దాటుకుని వచ్చి అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తైంది. ఈ మధ్యే ప్రారంభోత్సవమూ జరిగింది. ఎన్నో ఏళ్లుగా తమ అజెండాలో ఉన్న ఈ హామీని నెరవేర్చుకుంది బీజేపీ. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ కల నెరవేరిందంటూ ఇప్పటికే బీజేపీ ప్రచారం చేసుకుంటోంది. లోక్‌సభ ఎన్నికల ముందు ఆ పార్టీకి మంచి జోష్ ఇచ్చే పరిణామం ఇది. దీన్ని రాజకీయాలకు ముడి పెట్టొద్దు అని ఎంతగా చెప్పినప్పటికీ అది సాధ్య పడడం లేదు. కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ సమస్యను తమ ప్రభుత్వం పరిష్కరించిందని ఇటీవలే హోం మంత్రి అమిత్ షా కూడా లోక్‌సభలో స్పష్టం చేశారు. అయోధ్య కన్నా ముందు కాశీ విశ్వనాథుని ఆలయాన్ని పునరుద్ధరించడం వల్ల మోదీపై హిందువులకు ఎనలేని గౌరవం పెరిగింది. హిందూ ధర్మాన్ని నడిపించే వ్యక్తి అంటూ ప్రశంసలు పొందుతున్నారు. అయితే...ఎన్నో న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొని అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని చేపట్టిన మోదీ సర్కార్...అప్పుడే మరో లక్ష్యాన్ని పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అదే మధుర ఆలయ నిర్మాణం. శ్రీకృష్ణ జన్మభూమిలో ఔరంగజేబు మసీదు కట్టించారని హిందువులు ఎప్పటి నుంచో వాదిస్తున్నారు. రామ జన్మభూమి వివాదం కొలిక్కి రావడం వల్ల ఇప్పుడు కృష్ణ జన్మభూమిపైనే అందరి దృష్టి నెలకొంది. దీనికి తోడు ఇటీవల ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్..శ్రీకృష్ణ జన్మభూమిలో ఆలయం కట్టాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. అంటే...తమ అజెండాలో అది కూడా ఉందని హింట్ ఇచ్చారు. అయితే...కృష్ణ జన్మభూమి విషయంలోనూ ఎన్నో న్యాయపరమైన సవాళ్లని దాటుకోవాల్సి ఉంటుంది. యమునా నదీ తీరంలోని మధురలోనే శ్రీకృష్ణుడు జన్మించాడనేది హిందువుల బలమైన విశ్వాసం. ఇక్కడ ఒకటో శతాబ్దంలో విష్ణు ఆలయం నిర్మించారని చరిత్రకారుడు ఎంట్‌విసిల్ వెల్లడించాడు. రెండో చంద్రగుప్తుడు..అంటే విక్రమాదిత్యుడి కాలంలో ఇక్కడ మరో భారీ ఆలయం నిర్మించారని చెప్పాడు. ఇక్కడ పురావస్తు తవ్వకాల్లో మరి కొన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విష్ణు ఆలయాని కన్నా ముందు ఇక్కడ బౌద్ధ ఆనవాళ్లు కనిపించాయి. బౌద్ధ నిర్మాణాలను ధ్వంసం చేసి ఇక్కడ విష్ణు ఆలయం నిర్మించారని ప్రముఖ ఆర్కియాలజిస్ట్ అలెగ్జాండర్ స్పష్టం చేశాడు. బౌద్ధ నిర్మాణాలకు ఉపయోగించిన రాతితోనే ఇక్కడ ఆలయాన్ని నిర్మించారనీ చెప్పాడు. ఇక్కడ హిందువుల ఆలయాలతో పాటు బౌద్ధులు, జైనుల నిర్మాణాలూ ఉన్నట్టు చరిత్రకారులు చెబుతున్నారు. అప్పట్లో ఇక్కడ బౌద్ధమతమే విస్తృతంగా ప్రచారంలో ఉండేదన్నది కొందరి విశ్లేషణ. అయితే..11వ శతాబ్దం నుంచి భారత్‌లో ముస్లిం పాలకుల ఆక్రమణలు మొదలయ్యాయి. ఆ సమయంలోనే ఆలయాలపై దాడులు జరిగాయి. గజనీ మధురలోని ఆలయంపై దాడి చేసినట్టు చరిత్ర చెబుతోంది. 1150 సంవత్సరానికి చెందిన ఓ సంస్కృత శాసనం ఇక్కడ విష్ణు ఆలయం ఉందని చెబుతోంది. ఇప్పుడదే స్థానంలో కేశవ్ దేవ్ ఆలయముంది. ఇక్కడి విష్ణు ఆలయం మేఘాల్ని తాకుతుందా అన్న ఎత్తుగా పాలరాతితో ధగధగా మెరిసిపోయేదని ఆ శాసనంలో రాసుంది. అయితే...వరస దాడులు జరగడం వల్ల రూపు రేఖలు లేకుండా పోయాయి. ఢిల్లీ సుల్తానుల దాడులతో ధ్వంసమైంది. 1556-1605 మధ్య కాలంలో అక్బర్ పాలనలో పరిస్థితులు కాస్త మెరుగుపడ్డాయి. అక్బర్ మూడు సార్లు మధురని సందర్శించినట్టు చరిత్రకారులు చెబుతున్నారు. 1618లో అక్బర్ కొడుకు జహంగీర్ మధురలోని కత్రాలో ఆలయాన్ని నిర్మించాడు. 1659 లో ఔరంగజేబు వచ్చిన తరవాతే అసలు పతనం మొదలైంది. 1660లో అబ్దుల్ నబీ ఖాన్‌ని మధురకి గవర్నర్‌గా నియమించాడు ఔరంగజేబు. మధురలో అంతకు ముందు ఉన్న ఆలయాన్ని పడగొట్టి జామా మసీద్‌ని నిర్మించాడు. 1669లో ఔరంగజేబు సంచలన ఆదేశాలిచ్చాడు. మొఘల్ హయాంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో హిందూ నిర్మాణాల్ని ధ్వంసం చేయాలని తేల్చి చెప్పాడు. ఆ క్రమంలోనే 1670లో మధురలోని కేశవ్‌దేవ్ ఆలయాన్ని ధ్వంసం చేశారు. అక్కడే షాహీ ఈద్గా నిర్మించారు. అప్పటి వరకూ ఆలయంలో పని చేసిన పూజారులను ఆగ్రాకి తీసుకెళ్లి అక్కడే సజీవ సమాధి చేసినట్టు కొందరు చెబుతారు. ఈ ఈద్గా గురించే ఇప్పుడు వివాదమంతా నడుస్తోంది. కేశవ్‌దేవ్ ఆలయాన్ని ధ్వంసం చేసి మసీదు కట్టారని, అదే కృష్ణ జన్మభూమి అని హిందువులు వాదిస్తున్నారు. శ్రీకృష్ణుడు జన్మించిన స్థలానికి సమీపంలోనే ఉన్న కత్రా కేశవ్ దేవ్ ఆలయాన్ని ధ్వంసం చేసి 13.37 ఎకరాల భూమిలో ఈద్గా నిర్మించారన్నది హిందువుల వాదన. 1803లో మధుర బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పరిధిలోకి వెళ్లిపోయింది. 1815లో ఈ భూమిని ఈస్ట్ ఇండియా కంపెనీ వేలం వేసింది. అప్పట్లో రాజా పత్నిమల్ ఓ బ్యాంకర్ ఈ భూమిని కొనుగోలు చేశాడు. ఆ తరవాత 1944లో పత్నిమల్ వారసులు ఈ భూమిని ఇండస్ట్రియలిస్ట్ జుగల్ కిశోర్ బిర్లాకి విక్రయించాయి. 1951లో బిర్లా శ్రీ జన్మ భూమి ట్రస్ట్ ని ఏర్పాటు చేశాడు. ఇక్కడ ఆలయాన్ని నిర్మించేందుకు నిధులు సేకరించాడు. 1983 నాటికి ఆలయాన్ని పూర్తి చేశాడు. ఇప్పుడు ఈద్గా షాహి మసీదు పక్కనే ఉన్న ఆలయం ఇదే. 2020లో తొలిసారి ఈ స్థల వివాదంమొదలైంది. ఆ ఏడాది సెప్టెంబర్‌లో లక్నో వాసి, అడ్వకేట్ రంజన అగ్నిహోత్రితో పాటు మరో ఆరుగురు న్యాయ పోరాటం మొదలు పెట్టారు. కేశవ్ దేవ్ ఆలయ కాంప్లెక్స్‌లో ఉన్న మసీదుని వెంటనే తొలగించాలని పిటిషన్ వేశారు. అది కృష్ణ జన్మభూమిలో భాగమే అని వాదించారు.

## మహిళలకై ప్రత్యేక బ్యాంక్ ప్రారంభం





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 13-నంద్యాల పట్టణంలో మహిళలకై నూతనంగా జనని మాక్స్ లిమిటెడ్ నూతన బ్రాంచి ప్రారంభించినట్లు బ్యాంక్ సిఇఓ రమణ తెలిపారు. పట్టణం లోని సాయిబాబానగర్ కేబిఎస్ కాలనీ నందు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇంటి ఆదినారాయణతో పాటు పుర ప్రముఖులతో బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిఇఓ రమణ మాట్లాడుతూ జనని మాక్స్ యందు రోజు వారి పొదువులు, నెలవారి పొదుపులు చేసుకున్నవారికి 12 శాతం అనగా రూపాయి పొదుపుపై వడ్డీ ఇవ్వడం జరుగుతుందని అలాగే పొదుపులపై మూడు రెట్లు అప్పు సౌకర్యం దొరుకుతుందని, ఎఫ్డీలు, ఆర్డీలకు 9 నుండి 12 శాతం వడ్డీ లభిస్తుందని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా కోవెలకుంట్ల, ఆళ్ళగడ్డ, చాగలమర్రి పట్టణాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న "జననీ కోఆపరేటివ్ బ్యాంకు ఇప్పుడు మన నంద్యాల పట్టణంలో ప్రారంభించామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో నంద్యాల బిజెపి నియోజకవర్గ కన్వీనర్ అభిరుచి మధు, పుర ప్రముఖులు కశెట్టి కృష్ణమూర్తి, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు నరసింహా గౌడు, మహిళా నాయకురాలు పూజారి చెన్నమ్మ, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహణ...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 13 డోన్ పట్టణం, పాతపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 10వ తరగతి ఎలక్ట్రానిక్ ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఒకేషనల్ కోర్సు వల్ల విద్యార్థులకు నిత్యజీవితంలో ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయన్నారు. నేటి సమాజంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరగడం వల్ల, వాటి గురించి విద్యార్థులకు వొకేషనల్ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ వల్ల విద్యార్థులకు నిత్యజీవితంలో అనేక సమస్యల్ని పరిష్కరించుకోవడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వొకేషనల్ ఎక్స్టర్నల్ ల్యాబ్ ఎగ్జామినర్ (అసెసార్) గా హారూన్ ఖాన్ మరియు వొకేషనల్ ట్రైనర్ మహేష్ పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు అందుకున్న కురువ నాగేష్..

- సామాజిక సేవయే నా ఊపిరి..
ఎన్నో అవార్డులు అందుకున్న సామాజిక సేవాకర్త కురువ నాగేష్..
ప్రజాసేవే నా కర్తవ్యం..
కురువ నాగేష్ ను అభినందించిన పలువురు వక్తలు..
నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలో ముందంజలో ఉంటా..




విభారె జిల్లా ప్రతినిధితో ముఖాముఖి..విభారె న్యూస్ ఫిబ్రవరి 13 కర్నూలు..అభినందించిన మినిస్టర్ ఫ్రెండ్షిప్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాదు తెలంగాణలో రవీంద్రభారతిలో కళా సామాజిక పరిపూర్ణత పరిపూర్ణత కలిగిన అనేక ఆ సామాజిక సేవలను చేసినటువంటి వ్యక్తులను గుర్తించి ఈరోజు రవీంద్రభారతిలో కర్నూలు జిల్లా చెందినటువంటి కురువ బూసన్న కుమారుడు కురువ నాగేష్ ప్రజాసేవ బ్లడ్ ద్వారా ఏమి విద్యార్థి సమస్యలు ఐతే ఏమి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే వ్యక్తిని మహిళలపై అత్యాచారాలు మానభంగాలు హక్కులను సందర్భంగా ఉమెన్ రైట్స్ నేషనల్ ప్రొడక్షన్ కౌన్సిల్ నేషనల్ అధ్యక్షుడు కురువ నాగేష్ గారు మహిళలకు జరుగుతున్నటువంటి సమస్యలు ఏదైతే ఉంటే తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించడానికి తన వంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటాడు కాబట్టి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి కులం చూడడు మతం చూడడు రాజకీయం చూడడు వర్గం చూడడు ఎవరికి ఏ సమస్య ఉన్న ఆయన వినియోగించుకున్న వెంటనే ఆ సమస్యలను తీర్చడానికి తన వంతుగా కృషి చేస్తున్నందుకు కరోనా సమయంలో కూడా హాస్పిటల్లో ఉంటే పేషెంట్లను చూసి మాట్లాడి వారి యొక్క ట్రీట్మెంట్ కావాల్సిన డాక్టర్ తో మాట్లాడించి ట్రీట్మెంట్ కూడా ఇప్పించడం జరిగినది అదేవిధంగా స్కూల్లో కాలేజీలో పిల్లలకు అధిక ఫీజులు వేస్తే ఆ పేజీలు పరిష్కరించాలని తన ముందుకు మాట్లాడి ఆ ఫీజులు కూడా తగ్గించడం జరిగినది కరుణ సమయంలో కూడా తన ప్రాణాన్ని లెక్కచేయకుండా పేషెంట్ల దగ్గరికి వెళ్లి వయసులో ఏదైనా ట్రీట్మెంట్ కావాలంటే డాక్టర్ మాట్లాడించి అదే విధంగా కరోనా సమయంలో కూడా అన్నదాన కార్యక్రమాలు చేయడము జరిగినది తాను ప్రజాసేవ బ్లడ్ ద్వారా కూడా పేషెంట్లకు రక్తం కావాల్సి ఉంటే తాను వెంటనే వెళ్లి వారికి రక్తము ఇప్పించడం కూడా జరుగుతున్నది నిరుపేద కుటుంబాలు. తనకు ఫోన్ చేసిన వెంటనే. ముసలి వాళ్లకు కూడా పింఛన్లు అయితే ఏమి ఆపరేషన్ అయితే మొన్న కూడా తెలంగాణలోని అల్లంపూరు జోగులాంబగు చెందినటువంటి శేఖర్ అనే వ్యక్తికి బ్లడ్ అవసరం ఉంటే ప్రజాసేవ బ్లడ్ ద్వారా రక్తం కూడా ఇవ్వడం జరిగినది అదేవిధంగా ఆ వ్యక్తికి తన కలలో పాము కాటేస్తే వెంటనే ఫోన్ చేసిన వెంటనే హాస్పిటల్ తీసుకుపోయి హాస్పిటల్ జాయిన్ చేపించి డాక్టర్ తో మాట్లాడించి ట్రీట్మెంట్ ఇప్పించి తన కుటుంబాలతో మాట్లాడించి భరోసా కల్పించడం పేద కుటుంబాల కోసం ఎవరైనా పెళ్లి కాని వారు ఉంటే తనకు ఫోన్ చేస్తే వారికి ఆ పేషంట్ దగ్గరికి వెళ్లి హాస్పిటల్ చేర్పించి వారికి ఏదైతే ట్రీట్మెంట్ కావనో ఆ డాక్టర్ను పిలిపించి వెంటనే మాట్లాడించి ట్రీట్మెంట్ కూడా ఇప్పించడం జరుగుతున్నది ఇప్పించి జరగడం జరిగినది కుటుంబాలు తాను ఒక సమస్య తన దగ్గరకు వస్తే. తనవంతుగా పరిష్కరించడానికి అన్ని విధాలుగా సహకరిస్తూ ముందుకు వెళుతున్నాడు ఆయన చేసిన అనేక సామాజిక సేవలను గుర్తించి హైదరాబాదులో రవీందర్ భారతిలో తెలంగాణ ఎంపీ డాక్టర్ వేణుగోపాల్ ఆచారి సినిమా యాక్టర్ నటుడు డాక్టర్ మాలిక్ పద్మశ్రీ అవార్డు శ్రీ ఆచారి ఆచార్య కొలుకూరి శత చిత్రాల నిర్మాత తుమ్మలపల్లి గ్రామ సత్యనారాయణ డాక్టర్ నాగేశ్వరం శంకర్రావు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి విల్సన్ అందరి చేతుల మీదుగా కర్నూలుకు చెందినటువంటి కురువ బూసన్న కుమారుడు కురువ నాగేష్ కి డాక్టరేటు వారి అందరూ చేతులు మీదుగా అందుకోవడం నాకు చాలా సంతషంగా ఉన్నది ఈ కార్యక్రమంలో కురువ నాగేష్ మాట్లాడుతూ నేను కర్నూలుకు చెందినటువంటి వ్యక్తిని కనుక కానీ నన్ని హైదరాబాదు లోని తెలంగాణ అరవింద బాధితులు నన్ను పిలిపించి మినిస్టర్ ఫ్రెండ్షిప్ యూనివర్సిటీ కి నేను చేసిన సేవలను గుర్తించి నాకు డాక్టర్ ఇచ్చినందుకు వారికి శిరస్సు ఉంచి నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను నాకు 28 రాష్ట్రాల ప్రజలు అయితే ఏమి ప్రజా సంఘాలైతే కుల సంఘాలైతే మీ విద్యార్థి సంఘాలు అయితే మహిళా సంఘాలైతే లాయర్ సంఘాలైతే నా ఫ్రెండ్స్ నా కుటుంబ సభ్యులు ప్రెస్స్ మీడియా న్యూస్ ఆల్ పెప్పర్. వారి అందరూ నాకు సపోర్ట్ చేసి మీరందరూ సపోర్ట్ చేసి నందుకు నా ఒక్క. శిరస్సు వంచి నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఇంకా ముందు మీ అందరి సపోర్ట్ ద్వారా ఇంకా అనేక ప్రజలకు సేవ చేయడానికి ముందు మునుముందు ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చి మీ తమ్ముడుగా ప్రజలకు సేవలు అందిస్తానని చెప్పి మాట ఇస్తున్నాను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఇచ్చిన తల్లిదండ్రులకు కురువ బూసన్న కురువ ఈశ్వరమ్మ లకు వారి కుమారుడిగా పుట్టడం నా యొక్క పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నాను మా తల్లిదండ్రులకు వాళ్ళ పాదాలకు నమస్కరించి శిరస్సు వంచి తెలియజేస్తున్నాను గారికి అయితే తేదీ 12 0 2 2024 ఉదయము 11 గంటలకు నీకు ఎటువంటి సమస్య ఉన్న నా ఫోన్ చేయవచ్చు 8919587115 9866141570 ఈ నంబరు కాల్ చేయండి నన్ను బళ్లారి చౌరస్తా సంపత్ నగర్ మా కార్యాలయం లో కలవచ్చు.

## శ్రీ సుధా కళాశాల ఆణిముత్యాలు...






విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 13 మంగళవారం వెలువడిన జేఈఈ మెయిన్స్ సెషన్ 1 ఫలితాలలో శ్రీ సుధా కళాశాల విద్యార్థులు ఆణిముత్యాలులా వెలిశారని కళాశాల ప్రిన్సిపల్ యోగానంద రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వజిత్ 99.91, రంగనాథ్ రెడ్డి 99.29, సాయినాథ్ రెడ్డి 98.38, ఈశ్వర్ ప్రసాద్ 97.27, గౌతమ్ రెడ్డి 96.29, హర్షవర్ధన్ రెడ్డి 92.21,హిందూ 88.49,వినోద్ 88.07, కోమల శ్రేయ 86.33, మనోజ్ కుమార్ 84.29, వినయ్ 81.77,మురారి నరసింహ ముఖేష్ 80.55 సాధించినట్లు ఆయన తెలిపారు. కళాశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభినందించారు ఫలితాల సాధనకై కృషి చేసిన అధ్యాపక బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు




విభారె న్యూస్ ఫిబ్రవరి 13 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..నేటి నుండి 18 వరకు సూర్యనారాయణ స్వామి దేవాలయంలో పంచమ వార్షికోత్సవము, రథసప్తమి వేడుకలు

## అబ్బిరెడ్డిపల్లె గ్రామ దేవరకు హాజరైన..సుబ్బారెడ్డి



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి13 డోన్ మండల పరిధిలోని అబ్బిరెడ్డిపల్లె గ్రామంలో నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు ఆహ్వానం మేరకు గ్రామదేవర పూజా కార్యక్రమంకు హాజరైన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు టిడిపి నాయకులు

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి..- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

కోసిగి,ఫిబ్రవరి 13(విభారె న్యూస్) పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల కార్యదర్శి వీరేష్ సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు లు మాట్లాడుతూ. 2023 ఖరీఫ్ నందు రైతులు వివిధ రకాల పత్తి వేరుశనగ ఉల్లి మిరప పంటలు సాగు చేశారని పంటల సాగుకు వడ్డీలకు అప్పులు కోసి వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టారని కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల మండలంలో రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోవడంతో రైతుల పంట కోసం పెట్టిన పెట్టుబడి సైతం రాలేదని అన్నారు దీంతో అప్పులు తీర్చే మార్గం కానరాక రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొని ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు అంతేకాకుండా వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో బతికే మార్గం కానరాక వ్యవసాయ కూలీలు వేలాదిమంది వలస బాట పట్టారని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల ప్రకటించిన ఇంతవరకు రైతుల ఖాతాకు నష్టపరిహారం జమ చేయలేదని అంతేకాకుండా కరువు సహాయక చర్యలు కూడా చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారము ఇవ్వాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారము పంటల బీమా సౌకర్యం కల్పించాలని రైతులు రుణాలు మాఫీ చేయాలని అదేవిధంగా ఉపాధి పనులు ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు కల్పించి రోజు వేతనం 600 రూపాయలు



చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ శ్రీరాములు కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రైతులు రామకోటి హనుమంతు పూజారి శ్రీనివాసులు అదెప్ప కడియాల నరసప్ప జలీలు రామకృష్ణ చిన్న రెడ్డి మరి స్వామి బొంపల్లి వెంకటేశు గడ్డం నరసయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

## మట్టిలోని మాణిక్యాలను సానపట్టగలిగితే అంతర్జాతీయ తీసుకెళ్లొచ్చు: సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి....)

25,40,972 మంది క్రీడాకారులు తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో 17,59,263 మంది పురుషులు, 7,81,709 మంది మహిళా క్రీడాకారులున్నారు. వీరికి దాదాపు రూ.37 కోట్ల విలువైన స్పోర్ట్స్ కిట్లను ప్రభుత్వం అందించింది.గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో 3.30 లక్షలు, మండల స్థాయిలో 1.24 లక్షలు, నియోజకవర్గ స్థాయిలో 7,346, జిల్లా స్థాయిలో 1,731, రాష్ట్ర స్థాయిలో 260 మ్యాచ్‌లను దిగ్విజయంగా నిర్వహించింది. వివిధ దశల్లో విజేతలకు రూ.12.21 కోట్ల నగదు బహుమతులిస్తోంది. తొలి ఏడాది పోటీలు విజయవంతం కావడంతో భవిష్యత్‌లో మరింత ఎక్కువ మంది గ్రామీణ క్రీడాకారులను పరిచయం చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇకపై ప్రతి ఏటా 'ఆడుదాం ఆంధ్రా' నిర్వహించేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.విశాఖ వేదికగా జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి పోటీలు సోమవారం ముగిశాయి. మెన్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ మంగళవారం విశాఖలోని వైఎస్సార్ స్టేడియంలో జరగనుంది. ముగింపు వేడుకలకు హాజరవుతున్న సీఎం జగన్ చివరి ఐదు ఓవర్లను వీక్షించనున్నారు. అనంతరం క్రీడల వారీగా విజేతలకు సీఎం జగన్ నగదు బహుమతులను అందజేస్తారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లకు రూ.5 లక్షల చొప్పున, రన్నరప్‌లకు రూ.3 లక్షలు, సెకండ్ రన్నరప్‌లకు రూ.2 లక్షల చొప్పున నగదు బహుమతి అందించనున్నారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో విజేతలు రూ.2 లక్షలు, రన్నరప్ రూ.లక్ష, సెకండ్ రన్నరప్ రూ.50 వేలు అందుకోనున్నారు.ఈ మెగా టోర్నీద్వారా ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. చెన్నై సూపర్ సింగ్స్(సీఎస్‌కే)తో పాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా క్రికెట్‌లో టాలెంట్ హంట్ నిర్వహించింది. ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్ వాలీబాల్ ఫ్రాంచైజీలతో పాటు ఏపీకి చెందిన ఖోఖో, కబడ్డీ క్రీడా సంఘాలు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌క్రీడాకారులబృందాలు కూడాఈఎంపికలో భాగస్వామ్యుల య్యాయి. ఎంపికైన క్రీడాకారులకు శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చి, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దనుంది.

## జలజగడంలో షర్మిల దారెటు..

కడప, ఫిబ్రవరి 13 తెలుగు రాష్ట్రాల మధ్య జల యుద్ధం మొదలైంది. ఈ వివాదాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెరపైకి తెస్తోంది. ఏపీలోని జగన్ సర్కార్ కు మేలు చేసేలా కెసిఆర్ నాడు నిర్ణయాలు తీసుకున్నారంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. అసలు ఏం జరిగిందో వివరిస్తూ ఏకంగా అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించే ప్రసక్తే లేదని రేవంత్ సర్కార్ స్పష్టం చేస్తోంది. ఏకంగా అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రతిపాదించింది. అయితే దీనిపై పిసిసి అధ్యక్షురాలుగా ఉన్న షర్మిల ఎలా స్పందిస్తారో చూడాలి. నాడు తెలంగాణలోని వైయస్సార్సీపీ అధ్యక్షురాలిగా షర్మిల ప్రస్తావించారు. ఉభయ రాష్ట్రాల సీఎంలుగా ఉన్న కేసీఆర్, జగన్ లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలను సజీవంగా ఉంచేందుకు కేసిఆర్ ప్రయత్నించారని ఒక విమర్శ ఉంది. మొన్నటి తెలంగాణ ఎన్నికల పోలింగ్ రోజున ఏపీ సర్కార్ నాగార్జునసాగర్ పై దండయాత్ర చేసింది. అది పోలింగ్ లో కేసీఆర్ కు ప్రయోజనం చేకూర్చే ప్రయత్నం అని కాంగ్రెస్ ఆరోపించింది. ఒకవేళ అధికారం కోల్పోతే తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదంతో మళ్లీ అధికారంలోకి రావాలని కెసిఆర్ భావించినట్లు వార్తలు వచ్చాయి. ఉభయతారకంగా ఉంటుందని నాడు జగన్ తో సాగర్ డ్యాం పై దండయాత్ర చేయించారని కెసిఆర్ పై కాంగ్రెస్ కు అనుమానం ఉంది. అందుకు తగ్గట్టుగానే ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడాన్ని తప్పుపడుతూ కెసిఆర్ ఉద్యమానికి సిద్ధమయ్యారు. దీంతో రేవంత్ అప్రమత్తమయ్యారు. జగన్ తో రాజకీయ ప్రయోజనాల కోసం చేసుకున్న ఒప్పందాలను బయట పెట్టేందుకు నిర్ణయించుకున్నారు. కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల వల్ల ఏపీకి ఎలా లాభం చేకూరింది.. తెలంగాణ ఎలా నష్టపోయింది .. వంటి సమగ్ర వివరాలతోపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో చెత్తకు కూడా పన్ను కట్టే పరిస్థితి వచ్చింది...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 13 డోన్ మండలం, గోసానిపల్లె గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ తిరిగి తెలుగుదేశంపార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని,వైసీపీ ప్రభుత్వంలో ప్రజల పరిస్థితి ఎలా ఉందంటే చివరకు చెత్తకు కూడా పన్ను కట్టే పరిస్థితి వచ్చిందని. ప్రతి ఒక్కరం ఈ వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని అన్నారు. నేడు ప్రజలు వైసిపి పాలనలో విసుగు చెందారని, జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ





శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ కమలాపురం రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, గోవిందరెడ్డి, డోన్ మండలం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, మెట్ట మద్దయ్య మరియు డోన్ మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు.గోసానిపల్లె గ్రామ నాయకులు:నంద్యాల జిల్లా రైతు కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, కిట్టు, శ్యామ్ సుందర్ రెడ్డి, అడ్వకేట్ రాముడు, సురేష్, ధను, ప్రసాద్, శ్రీరాములు, రాజేష్, రామాంజినేయులు, రమేష్, నారాయణ, అంజి, అచ్చన్న, సుంకన్న, వేంకటేష్, రాముడు, రాముడు, శంకర్, వెంకటరాముడు, రామదాసు తదితరులు...

# అఖిలప్రియ వర్సెస్ బ్రిజేంద్ర



కర్నూలు, ఫిబ్రవరి 13 తరతరాలుగా ఉన్న కక్షలు, కార్పణ్యాలు..ఆధిపత్య పోరులో ప్రాణాలు కోల్పోయినవారు ఎందరో..ఒకప్పుడు బాంబుల గడ్డగా పేరుగాంచిన ఆ పోరుగడ్డలో ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. ఫ్యాక్షన్ గొడవలు తగ్గి ఆళ్లగడ్డలో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. అయితే ఎన్నికల సమయం వచ్చిందంటే చాలు...మళ్లీ ఒకరమైన ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తుతున్నాయి. అధికార పార్టీ వైసీపీ నుంచి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి , తెలుగుదేశం నుంచి మరోసారి భూమా అఖిలప్రియా పోటీలో నిలిచే అవకాశం ఉంది. ఈ రెండు కుటుంబాల మధ్య తరతరాలుగా ఆధిపత్య పోరు కొనసాగుతుండగా..మరోసారి వారసులు పోటీలో ఉండటం ఆసక్తి రేకెత్తిస్తోంది.నంద్యాల జిల్లా ఆళ్లగడ్డఅంటేనే ఒకపుడు బాంబుల గడ్డ గా పేరు . తరతరాలుగా ఇక్కడ గంగుల కుటుంబం, భూమా కుటుంబాలు ఆధిపత్యం కోసం పోరాటాలు చేస్తున్నాయి. వీరి కుటుంబాల్లో ఎంతోమంది ఈ ఫ్యాక్షన్ రాజకీయాలకే బలయ్యారు.ఒకరు ఒక పార్టీలో ఉంటే మరొకరు ప్రత్యర్థి పార్టీకి జంప్ అవుతారు. ఇక్కడి వీరి వర్గానికి పార్టీలతో పనిలేదు. తమ నేత ఏం చెబితే అదే వేదం. ఏ గుర్తుపై గుద్దమంటే కళ్లు మూసుకుని గుద్దేస్తారు. గంగుల ప్రభాకర్ రెడ్డి, భూమానాగిరెడ్డిమధ్య ఆధిపత్య పోరు నువ్వా నేనా అంటూ నడిచింది. భూమానాగిరెడ్డి తెలుగుదేశంపార్టీలో చేరి కర్నూలు జిల్లాను ఏలారు. జిల్లా అధ్యక్షుడిగా అన్నీ తానై నడిపారు. ఆయన భార్య శోభానాగిరెడ్డి సైతం రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. తెలుగుదేశంతో విభేదించి ప్రజారాజ్యం చేరిన భూమా దంపతులు...ఆ తర్వాత వైసీపీ గూటికి చేరారు. 2014 ఎన్నికల ముందు జరిగిన రోడ్డుప్రమాదంలో శోభానాగిరెడ్డి మృతిచెందడంతో ఆతర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ఆమె వారసురాలుగా పెద్ద కుమార్తె భూమా అఖిలప్రియ అసెంబ్లీలో అడుగుపెట్టారు. తెలుగుదేశం అధికారంలో చేపట్టడంతో సొంతగూటికి తెలుగుదేశంలోకి భూమా కుటుంబం అడుగుపెట్టి ఈసారి ఏకంగా అఖిలప్రియమంత్రిపదవి దక్కించుకుంది. చిన్న వయసులోనే రాజకీయంగా ఎన్నో ఎదురు దెబ్బలు చూసిన అఖిలప్రియ...తండ్రి మరణించినా, గత ఎన్నికల్లో ఓటమిపాలైనా గుండె నిబ్బరంతో కేడర్ ను కాపాడుకుంటూ వస్తున్నారు. ఎన్నికలు సమయం దగ్గరపడుతుండటంతో ఇప్పుడు ఆళ్లగడ్డలో మళ్లీ వేడి రాజుకుంది.ఆళ్లగడ్డపై మరోసారి జెండా ఎగురవేసేందుకు గంగుల కుటుంబం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అధికారం అండతో అఖిలప్రియాపై సామ, దాన, దండోపాయాలను ప్రయోగిస్తోంది. గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి ఆమెపై పలుమార్లు కేసులు పెట్టి వైకాపా ప్రభుత్వం వేధిస్తోంది. ఆమెకు ప్రత్యర్థుల నుంచే కాకుండా సొంత మనుషుల నుంచీ పోటీ ఎదుర్కోవాల్సి వస్తోంది. తండ్రికి అత్యంత సన్నిహితుడైన ఏవీ సుబ్బారెడ్డితో గొడవలు, అన్న కిషోర్ కుమార్ రెడ్డితో వైరం ఇబ్బంది కలిగించే అంశాలే. అయితే నారాలోకేశ్ చేపట్టిన యువగళం, అధినేత చంద్రబాబు నాయుడి రా..కదలిరా సభలు విజయవంతం చేయడంతో అటు అధిష్ఠానం దృష్టిలోనూ ఇటు కేడర్ దృష్టిలోనూ మంచిమార్కులే పడినట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డతోపాటు నంద్యాలోనూ తమ కుటుంబ సభ్యులే పోటీలో ఉంటారని అఖిలప్రియ అంటున్నా...ప్రస్తుతానికి ఆళ్లగడ్డలో మాత్రం సీటు కన్ఫార్మ్ అయినట్లేనని తెలుస్తోంది. కానీ జనసేనతో పొత్తులో భాగంగా సీట్ల వ్యవహారం తేలాల్సి ఉంది. జనసేన తరఫున ఇరిగెల రాంపుల్లారెడ్డి సీటు ఆశిస్తున్నారు. ఈ కుటుంబంతోనూ భూమా కుటుంబానికి విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరి వీరిద్దరూ కలిసి పని చేస్తారా అనేది ప్రశ్నార్థకమే. తమదేనన్న దీమాలో ఉంది. అఖిలప్రియ దూకుడు వ్యవహారం, వివాదస్పద నిర్ణయాలే తమను గెలిపిస్తాయని వారు అంటున్నారు.

# రాజధాని, పోలవరం.. శాపాలేనా

ఏలూరు, ఫిబ్రవరి 13 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు విమర్శించిన ఆ రెండు అంశాలే ఇప్పుడు జగన్ వైపు కూడా వేలెత్తి చూపుతున్నాయి. జనంలోనూ ఇదే చర్చ జరుగుతుంది. రెండు ప్రభుత్వాలు మారినా.. ఇద్దరు ముఖ్యమంత్రులు పనిచేసినా ఎవరూ వీటిని పూర్తి చేయకపోవడంపై ఏపీ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో నిర్మాణం కానివి జగన్ పాలనలోనైనా పూర్తవుతాయని భావించిన ప్రజలకు నిరాశే ఎదురయింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ రెండు నెలల్లో ఈ రెండు ప్రధాన పనులు పూర్తయ్యేందుకు అవకాశమే లేదు. అదే విమర్శను జగన్ ఇప్పుడు ఎదుర్కొనడం.. అదీ ఎన్నికలకు ముందు ఇవి వైసీపీకి తలనొప్పిగా మారనున్నాయి. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో వ్యవసాయ రంగం కొంత పుంతలు తొక్కనుంది. తాగు, సాగునీటికి ఇబ్బందులుండవు. పేరుకు జాతీయ హోదా కలిగిన ప్రాజెక్టు అయినప్పటికీ పదేళ్లవుతున్నా అది పూర్తి కాలేదు. గతానికి భిన్నంగా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిందేమీ లేదన్న విమర్శలున్నాయి. పోలవరం ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభిస్తే తాము పూర్తి చేస్తామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ సర్కార్ ఇప్పుడు దానిని పూర్తి చేయలేక చేతులెత్తేసే పరిస్థితి వచ్చింది. దానికి కేంద్రం నిధులు సక్రమంగా విడుదల చేయకపోవడం అని వైసీపీ నేతలు చెప్పినా జనం వినే పరిస్థితి లేదు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల ప్రజలకు కూడా సాయం అందించలేకపోయారంటే ప్రభుత్వ నిర్లక్ష్యమా? చేతకాని తనమా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఇక గత ప్రభుత్వం అమరావతిని ఏపీకి రాజధానిగా ప్రకటించింది. తాత్కాలిక భవనాలను నిర్మించింది. అమరావతి రాజధాని నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో జరగలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దానిని పూర్తిగా పక్కన పెట్టేసింది. తాము అమరావతి రాజధానికి వ్యతిరేకమని, మూడు రాజధానులంటూ కొత్త గళం అందుకుంది. మూడు రాజధానులని జగన్ అసెంబ్లీలో ప్రకటించి నాలుగేళ్లవుతున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీనికి న్యాయపరమైన వివాదాలు కారణమని చెప్పుకోవచ్చు కానీ, ఇటు ఏపీకి రాజధాని లేకుండా చేశారన్న అపవాదును జగన్ ఎదుర్కొనక తప్పడం లేదు. మూడు రాజధానులు కూడా ఏర్పాటు కాలేదు. కేవలం సంక్షేమానికే పెద్దపీట వేసిన జగన్ అభివృద్ధి పనులను పూర్తిగా పక్కన పెట్టేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంతకూ ఐదేళ్లలో రాష్ట్రంలో ఏం చేశారని ప్రశ్నించిన వాళ్లకు బటన్ నొక్కడం మినహా మరొక జవాబు లేకుండా పోయింది. రెండు ముఖ్యమైన అంశాలను జగన్ ప్రభుత్వం కూడా పక్కన పెట్టిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# ముఖ్య మంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన..

విభారె న్యూస్ ఫిబ్రవరి 13 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..గౌరవ ముఖ్యమంత్రి పర్యటన కు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలి.7 వందల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఫిబ్రవరి 15 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కర్నూలు కు రాక.భద్రత పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు ఐపియస్,జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్.ఫిబ్రవరి 15 వ( గురువారం) తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి కర్నూలు రాక సందర్భంగా భద్రత పరంగాపకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావుఐపియస్,జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచించారు.ఎమ్మిగనూరు శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహోమునకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరు అవుతున్నందున కర్నూలు బళ్ళారి రోడ్డులోని కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ పరిసరాలను,ఓర్వకల్లు ఏయిర్ పోర్టు లో



భద్రతా పరంగా పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ బందోబస్తువిధులలో అడిషనల్ఎస్పీఒకరు,4గురు డిఎస్పీలు, 16 మంది సిఐలు,17 మంది ఎస్సైలు,63 మంది ఎఎస్సైలు హెడ్ కానిస్టేబుళ్ళు,130 మంది కానిస్టేబుళ్ళు ,18 మంది మహిళా పోలీసులు,70 మంది హోంగార్డులు,ఇతర జిల్లాల నుండి అడిషనల్ ఎస్పీ ఒకరు,5 మంది డిఎస్పీలు,9 మంది సిఐలు,30 మందిఎస్సైలు,50మందిఎఎస్సైలు,హెడ్ కానిస్టేబుళ్ళు,110 మంది కానిస్టేబుళ్ళు,18 మంది మహిళా పోలీసులు, 50 మంది హోంగారులు,3 స్పెషల్ పార్టీలు, 97 మంది ఎఆర్ పోలీసులు బందోబస్తు విధులలో పాల్గొంటారు. హెలిప్యాడ్,వాహనాలపార్కింగ్,తదితరఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పని చేయాలని,ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రివచ్చేముఖ్యమైనరహదారులను,రూట్ బందోబస్తులను పరిశీలించారు.పోలీసు అధికారులకు సిబ్బందికి తగిన సూచనలు,సలహాలను చేశారు.ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలోకర్నూలుమున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, అడిషనల్ ఎస్పీఅడ్మిన్ నాగరాజు,కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయశేఖర్,ట్రైనీడిఎస్పీభావన,సిఐలునాగరాజు యాదవ్,శ్రీనివాస రెడ్డి, శంకరయ్య,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మీవాటఎంత మావాటఎంత మాకు పిలిచి ఇవ్వాలి: - వేల్పులగోపాల్..




విభారె న్యూస్ ఫిబ్రవరి 13 కోడుమూరు... భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ కోడుమూరు అసెంబ్లీలో ఉన్నటువంటి కోడుమూరు చనుగోండ్ల గూడూరు మీదుగా వెళ్లే రహదారి దాదపుగా 30 సంవత్సరాలుగా కొట్టుమిట్టాడుతున్నటువంటి ఈ సమస్యను భారతీయ జనతా పార్టీ లో ఉన్నటువంటి అసెంబ్లీ నాయకులు జిల్లా నాయకులు అందరూ కృషిచేసి రాష్ట్ర అధ్యక్షుల వారికి వివిధ శాఖలకు చెందిన కేంద్ర మంత్రులకు మేము 2024 ఎలక్షన్లో దృష్టిలో ఉంచుకొని ప్రజల దగ్గరకు ఏ విధమైనటువంటి స్వరంతో వెళ్లాలని మేము జిల్లా నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి విన్నపించగా వారు మామోర ఆలకించి రోడ్డు నిర్మాణం కోసం దాదపుగా 6 కోట్ల 79 లక్షల రూపాయలు మంజూరు చేశారు ఈనిధులలో కేంద్ర ప్రభుత్వం వాట 60 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం ఉంది గనుక భారతీయ జనతా పార్టీ నాయకులకు కచ్చితమయినటువంటి పిలుపు ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము కనుక ఇక మీదటనైనా కేంద్ర ప్రభుత్వ వాటలో ఉన్నటువంటి ప్రతి కార్యక్రమాన్ని మాకు సమాచారం ఇవ్వగలసిందిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అలాగే అసెంబ్లీలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే సుధాకర్ బాబుకి మరియు కూడ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి ఎమ్మెల్యే సుధాకర్ బాబుని పిలవడం పిలవకపోవడం మీ ఇష్టం కానీ మాకు మాత్రం పిలవాల్సిందేనని తెలుపుతూన్నాము లేనిపక్షంలో ప్రజలే మీకు ఈ 24 ఎలక్షన్లలో తగు గుణపాఠం నేర్పుతారని కోడుమూరు అసెంబ్లీ ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలు కూడ సిద్ధంగా ఉన్నారని మీరు గ్రహించాలని అన్నారు.

## బూత్ కమిటీలను- త్వరగా పూర్తి చేయండి..

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు..- కే బాబురావు..



విభారె న్యూస్ ఫిబ్రవరి 13 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..బూత్ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు తెలియజేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కర్నూలు నగర కాంగ్రెస్ నాయకుల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో పోలింగ్ బూత్ లో వారీగా బూత్ కమిటీలు పూర్తి చేయాలని ఒక్కొక్క పోలింగ్ బూత్ కు ఇద్దరేసి చొప్పున వారి పేరు సెల్ నెంబర్లు త్వరగా పూర్తిచేసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయమునకు పంపాలని, ఆయా నియోజకవర్గాల ఇన్చార్జీలు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో కమిటీలు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, డిసిసి ఉపాధ్యక్షులు బి బతకన్న కే వెంకటరెడ్డి, సయ్యద్ రియాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శులు పోతుల శేఖర్, భరత్ కుమార్ ఆచారి, కె సత్యనారాయణ గుప్త, ఎన్ చంద్రశేఖర్, షేక్ నవీద్ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తపేట మున్న, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈ లాజరస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, జిల్లా మహిళా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత, సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి కార్యదర్శులు ఏజాస్ అహ్మద్, బి సుబ్రహ్మణ్యం అబ్దుల్ హై, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాద్రి పాషా కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు ఎకో సిస్టం లో పేర్లు నమోదు చేసుకోండి - - మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 13-భారత ప్రభుత్వం వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం స్కీం పైలెట్ ప్రాజెక్టును స్వచ్ఛంద కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. రాష్ట్రంలో మురుగు మరియు సెప్టిక్ ట్యాంక్ కార్మికుల జీవన భద్రతా మరియు మెరుగైన ఉపాధికి కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ పథకం యొక్క లక్ష్యాలు మురుగు మరియు సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రెట్టింపు వైద్య సహాయం అందించడం, ద్వారా మెరుగైన జీవనోపాధికి రుణాలు వారి పిల్లలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్షిప్ ద్వారా ఉన్నత మరియు మెరుగైన విద్య అందించటం, అధిక సబ్సిడీ ద్వారా సెప్టిక్ ట్యాంక్ ను ను సర్వే ద్వారా అందించడం భద్రత మరియు జీవనోపాధి కల్పించుట కొరకు శిక్షణనివ్వడం. ఇందుకు గాను మన పరిధిలో ఉన్న మల మురుగు శుభ్రపరచు కార్మికులకు, సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్లు, హెల్పర్లు మరియు మలమురుగు శుభ్రపరచుటలో ఎవరైతే ప్రత్యక్షంగానో మరియు పరోక్షంగాను పాల్గొంటున్నారో వారు మన మునిసిపాలిటీలో వారి యొక్క వివరాలను 19-02-2024 తేదీన నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం పథకంలో నమోదు చేసుకొనుటకు ఈ పురపాలక సంఘం నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగినది. కావున ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికులు సెప్టిక్ ట్యాంక్ కార్మికులు నమోదు చేసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.

## శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయ అన్నప్రసాద వితరణ కు భక్తుల విరాళం..



విభారె న్యూస్ ఫిబ్రవరి 13 శ్రీశైలం..13.02.2024 శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 1,00,116/-లను చింతల అన్నపూర్ణ,గుంటూరు వారు విరాళాన్ని అందజేశారు.ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. ఫణిధర ప్రసాద్ కు అందజేయడం జరిగింది.దేవాలయంవారు వీరికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు..స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు.

# అతివేగం అత్యంత ప్రమాదకరం జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 13- నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు జిల్లాలోని అన్ని సబ్-డివిజన్లలో అన్ని పోలీసు స్టేషన్ ల పరిదులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలీసు అదికారులు స్కూల్లు,కాలేజీలలో మరియు విధ్యార్థిని,విధ్యార్థులకు మరియు డ్రైవరు లకు ప్రజలకు ఇలా అందరికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు . ప్రమాదాల నివారణకు ఆర్టీఓ శివారెడ్డి తో కలసి ఎన్ హెచ్ -40 రహదారిలో గల బ్లాక్ స్పార్ట్ ల వద్ద ప్రమాదాల నివారకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అదికారులతో జిల్లా పోలీసు కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశంలో జిల్లా ఎస్పీ కొన్ని ఆదేశాలు జారీ చేశారు హైవే లలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలలో సోలార్ బ్లింకర్స్ లైట్ లను ఏర్పాటు చెయ్యాలని రోడ్డు ప్రమాదాలు జరిగే చోట (బ్లాక్ స్పార్ట్ ) లవద్ద వాహనాల వేగం తగ్గించడానికి బారికేడ్స్ ఏర్పాటు చెయ్యాలని బ్లాక్ స్పార్ట్ లవద్ద ప్రమాద సూచికలను ఏర్పాటు చెయ్యాలని . రాత్రి సమయాలలో కనిపించేలా రేడియం స్టిక్కర్స్ లతో ఏర్పాటు చెయ్యాలని . డివైడర్లు దాటే ప్రదేశాలలో జీబ్రా లైన్స్ వెయ్యాలి మరియు వాహనాల వేగం తగ్గించుటకు బారికేడింగ్ ఏర్పాటు




చెయ్యాలని కోరారు రోడ్లపై వాహనాలు తిరగడం వలన డివైడర్ లను చూచించే లైన్స్ చెరిగి పోవడం జరిగిందని వాటిని మళ్ళీ వేయాలని సూచించారు.ప్రమాదాలు జరిగే చోట రాత్రి పూట రోడ్డు కనిపించేలా రోడ్డుకు ఇరువైపుల క్యాట్ ఇస్స్ ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉందని అన్నారు .ఎన్ హెచ్ -40 రోడ్డు నందు డివైడర్లపై చెట్లు నాలుగు అడుగులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యాకమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల ఆర్టీఓ . శివారెడ్డి , నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అదికారులు. సాయి ,కార్తీక్,హరినాథ్ రెడ్డి ,కాంట్రాక్టర్ బాష,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 13-నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు గారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో గిరిజనుల నుంచి వచ్చిన వినితుల సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ను వడిత్యా శంకర్ నాయక్ కోరారు.కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ గిరిజన ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఎస్టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ గారితో పాటు జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్ర నాయక్ సోషల్ మీడియా అధ్యక్షుడు హనుమంతు నాయక్, కటారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రహిమాన్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 13-ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ డాక్టర్స్ సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని నంద్యాలలో రహిమాన్ గారి హాస్పిటల్ కి వెళ్లి కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా చింతల మోహన్ రావు మాట్లాడుతూ డాక్టర్ రెహమాన్ గారి సేవలను గుర్తించి వారికి ఈ సమశ్చిత స్థానాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఎంతోమంది పేదవారికి ఫ్రీ వైద్యం అందిస్తూ తక్కువ ఖర్చుతో ట్రీట్మెంట్ చేస్తూ సేవలందిస్తూన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నన్ను గుర్తించి ఈ బాధ్యతలు అప్పజెప్పడం పట్ల కాంగ్రెస్ పార్టీ పెద్దలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు గొల్ల రాజేష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు పాస్టర్ పాలరాజ్, శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ జజ్జరా రవిబాబు ,బండి ఆత్మకూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అబ్రహం, డాక్టర్ రెహమాన్ గారి మిత్ర బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190